ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXIV/63/2023

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 09.08.2023 (బుధవారం) నుండి 13.08.2023 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 31 నుండి 38 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- వర్షాభావ పరిస్థితుల సూచనలున్నందున వర్షాధార పంటలలో తరచుగా అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.

వరి

- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.
- ఇదివరకే నార్లు పోసుకున్న రైతులు ఈ వర్షాలను సద్వినియోగం చేసుకొని నాట్లు పూర్తి చేసుకోవాలి.
- వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు గుంట నారుమడికి 400 గ్రా. కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఇసుకలో కలిపి నారుమడిలో చల్లుకోవాలి.
- ఇప్పటి వరకు నార్లు మొదలు పెట్టని రైతులు దమ్ము చేసిన పొలాలలో స్వల్ప కాలిక వరి రకాలను ఎంపిక చేసుకొని నేరుగా విత్తనం వెదజల్లుకోవాలి.
- వరిలో పైపాటుగా రసాయన ఎరువులు దుబ్బు చేసే దశలో మరియు అంకురం తొడిగే దశలో బురద పదునులో మాత్రమే పొలంలో సమానంగా వెదజల్లి మరలా 48 గంటల తర్వాత నీరు పెట్టాలి.
- వరిలో దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతీ రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలి బాటను తూర్పు పడమర దిశలలో ఉండే విధంగా మూడు వారాల వయస్సు గల నారుతో వరినాట్లను సెప్టెంబర్ మొదటి వారంలోపు పూర్తి చేసుకోవాలి.

- వరిలో కాండంతొలుచు పురుగు మరియు ఉల్లికోడు ఆశించే ప్రాంతాలలో నాటిన 15 రోజుల తరువాత ఎకరానికి  కిలోల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 8 జి గుళికలు లేదా3 కిలోల కార్బోఫ్యురాన్ 10 4G  గుళికలను పొలంలో వేసుకోవాలి.

## ప్రత్తి

- వర్షాభావ పరిస్థితుల సూచనలున్నందున వర్షాధార పంటలలో తరచుగా అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 మరియు 40 రోజుల వయసున్న పంటకు పైపాటుగా మొక్కలకు 5 సెం. మీ దూరంలో మరియు అంతే లోతులో వేసి మట్టితో కప్పవలెను.
- పంట త్వరగా కోలుకోవడానికి 10 గ్రా. పాలిఫిడ్ (19:19:19) లేదా మల్టీ-కే (13-0-45) లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా కాండానికి మందు పూసే పద్దతిలో మొనోక్రోటోఫాస్ + నీరు (1:4 నిష్పత్తి) మిశ్రమ ద్రావణాన్ని 30 మరియు 45 రోజుల పంట దశలో కాండం మీద పూయాలి.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె,  పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- గడ్డి జాతి మరియు వెడల్పాకు కలుపు మొక్కలను (2-3 ఆకుల దశ) నివారించడానికి 2.5 మి.లీ. క్విజలోఫాప్ ఇథైల్ + పైరిథాయోబ్యాక్ సోడియం కలుపు మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- వర్షాభావ పరిస్థితుల సూచనలున్నందున వర్షాధార పంటలలో తరచుగా అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.
- కలుపు నివారణకు విత్తే సమయంలో కలుపు మందులను వేయని రైతులు పంట 15-18 రోజులు లేదా కలుపు 2-4 ఆకుల దశలో 115మి.లీ. టెంబోట్రయాన్ 34.4% SC మరియు 400 గ్రా. అట్రాజిన్ కలుపు మందును పిచికారి చేసి వెడల్పాకు మరియు గడ్డి జాతి కలుపు మొక్కలను నివారించుకోవలెను.

- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా మరియు 15 కిలోల పోటాష్ ను వేసుకోవాలి.
- రైతులు పంటను విత్తిన 15రోజుల వ్యవధిలో కత్తెర పురుగు నివారణ చెర్యలు చేపట్టాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించినట్లయితే, నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
- మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను.

## సోయాచిక్కుడు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పెంకు పురుగు మరియు కాండం ఈగ ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్తగా పురుగులు ఆశించకుండా 0.4 మి.లీ. థయోమిథాక్సాం + లాంబ్డా సైలోత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరం పొలంలో పెద జల్లుకోవాలి.
- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు నివారణకు, 1 మి.లీ. నోవల్యూరాన్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ 20% EC లేదా 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## అపరాలు

- రైతులు విత్తే సమయంలో రసాయన ఎరువులు వేయనట్లయితే ఎకరాకు 50 కిలోల DAP రసాయన ఎరువును పైపాటుగా మినుము, పెసర మరియు కంది మొదలైన అపరాల పంటలలో వేసుకోవాలి.

## కంది

- వర్షాభావ పరిస్థితుల సూచనలున్నందున వర్షాధార పంటలలో తరచుగా అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.

## మిరప

- మిరప పంట నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

- మిరపలో కోయినోఫోర కొమ్మకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వంగ**

- వంగలో రసం పీల్చే పురుగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి ప్రధాన పొలంలో పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231